క్లుప్తంగా

నియామకం



కాళేశ్వరం: మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన రాంశెట్టి మనోజ్‌ను బీజేపీ మండల అధ్యక్షుడిగా నియమించారు. మనోజ్ విద్యార్థి దశనుంచే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌లో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి బాధ్యతలు నిర్వహించి కార్యక్రమాల్లో చురుకుగా పని చేశాడు. గత నాలుగు సంవత్సరాల నుంచి బీజేవైఎం మండల అధ్యక్షుడిగా పని చేశాడు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి, పెద్దపల్లి జిల్లా ఎన్నికల అధికారి భూమయ్య, రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఆకుల శ్రీధర్, నాయకులకు, బూత్ అధ్యక్షులకు, కార్యకర్తలకు ధన్యవాదలు తెలిపారు.

పాలకమండలిని నియమించాలి

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం దేవస్థానం (ట్రస్టుబోర్డు) పాలకమండలిని కుంభాభిషేకానికి ముందే నియమించాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును మహదేవపూర్ మాజీ జెడ్పీటీసీ గుడాల అరుణశ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 7, 8, 9 మూడు రోజుల పాటు కుంభాభిషేకం జరుగుతుందని అధికారులతో భక్తులకు ఇబ్బందులు జరిగే అవకాశం ఉందని, పాలకమండలి నియామకం జరిగితే చైర్మన్, ధర్మకర్తలు పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. రీ నోటిఫికేషన్ దరఖాస్తు చేసే గడువు కూడా ఈనెల 26తో ముగుస్తుందని తెలిపారు. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి, మే 15 నుంచి 26 వరకు సరస్వతి నది పుష్కరాలు ఉన్నాయని దృష్టి పెట్టుకొని భక్తిపరులు, యోగ్యత కలిగిన వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని ఆమె మంత్రిని కోరారు.

అప్రమత్తంగా ఉండాలి



టేకుమట్ల: సంక్రాంతి పండగ సందర్భంగా పతంగులు ఎగురవేస్తున్న సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్సై గోగికారి ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పండగ సెలవుల్లో పిల్లలపై తల్లిదండ్రులు తగు జాగ్రత్తగా ఉండాలని పతంగులు ఎగరవేసే సమయంలో అందుబాటులో ఉండాలన్నారు.పిండి వంటలు చేసే సమయంలో పిల్లలను దూరంగా ఉంచాలని సూచించారు. మండల ప్రజలు ఆనందంగా పండుగ జరుపుకోవాలని తెలిపారు. ప్రతీ ఇంట్లో సంక్రాంతి వెలుగులు వెలగాలని మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రికి వినతి

భూపాలపల్లి రూరల్: పట్టణంలో కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సోమవారం హైదరాబాద్‌లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు వినతిపత్రాన్ని అందజేసినట్లు భూపాలపల్లికి చెందిన కొమురయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తన భూమిలో ఇళ్లు నిర్మించుకోకుండా అడ్డుకుంటున్నారని, తనకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు.

బియ్యం అందజేత

ములుగు రూరల్: మండలంలోని జంగాపల్లి గ్రామానికి చెందిన రేణుకుంట్ల దేవక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని సర్వర్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు మామిడిపెల్లి రమేశ్ పరామర్శించి ట్రస్టు నుంచి 50 కేజీల బియ్యం అందించారు. ట్రస్టు సభ్యులు తదితరులు ఉన్నారు.

అధ్వానంగా ప్రకృతి వనాలు

ఎండిపోతున్న మొక్కలు
- పట్టించుకోని అధికారులు

చిట్యాల: మండలంలోని పల్లె ప్రకృతి వనాలు ఆదరణకు నోచుకోకుండా వెలవెలబోతున్నాయి. గత ప్రభుత్వం హయాంలో ప్రజలకు ఆహ్లాదాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో పల్లె ప్రకృతి వనాలను నిర్మించారు. అప్పటి సర్పంచ్, పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో వనాలలో సస్యరక్షణ పనులు చేస్తూ మొక్కల పెంపకాన్ని విరివిరిగా చేపట్టారు. ఇక్కొక్క వనానికి సూమారు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు చేశారు. ప్రస్తుతం వనాలలో నాటిన మొక్కలు ఎండిపోతున్నాయని కనీసం అధికారులు పట్టించుకున్న పాపాన లేదని ప్రజలు వాపోతున్నారు. ఎంతో ఖర్చు చేసి మొక్కలను ఏర్పాటు చేస్తే కనీసం వాటికి నీరు పెట్టి దుస్థితి లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే కొన్ని పల్లె ప్రకృతి వానలలో మద్యం ప్రియులు అందులోనే మద్యం తాగుతూ అక్కడే సీసాలను వదిలి వేస్తున్నారు. కొన్ని పల్లె ప్రకృతి వనాలలో కోనోకార్పస్ మొక్కలు నాటడం మూలంగా అక్కడి వెళ్లిన వారికి ఆయాసం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందంటుని పలువురు తెలుపుతున్నారు. పల్లె ప్రకృతి వనాలలో పూల మొక్కలు, పండ్ల మొక్కలు నాటితే బాగుండేదని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి పల్లె ప్రకృతి వనాలను అందుబాటులోకి తీసుకువచ్చి ఆహ్లాదాన్ని పంచే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



పల్లె ప్రకృతి వనంలో ఎండిపోయిన మొక్కలు



అధ్వానంగా ఉన్న ప్రకృతి వనం

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

టేకుమట్ల: మండలంలోని అంకుషాపూర్‌లో కొనసాగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు టేకుమట్ల మాజీ ఎంపీటీసీ ఆదిరఘు దుస్తులను అందించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు సదానంధం, నిమ్మల స్వామి, తుమ్మల నాగరాజు, మచ్చ రాజయ్య, రాం కుమారస్వామి, రాములు, సలికొమ్ముల ప్రభాకర్, మేకల అశోక్, మచ్చ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మండల కేంద్రానికి చెందిన క్రీడాకారులకు పీఏసీఎస్ డైరెక్టర్ గంగాధరి స్వప్నరాజు సోమవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత సామాజిక సేవా కార్యక్రమాలలో ముందు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు రాజ్‌కుమార్, శివ, అజయ్, రాహుల్, రాజు సాయి పాల్గొన్నారు.



టేకుమట్ల: దుస్తులు అందజేస్తున్న రఘు



క్రీడా దుస్తులు అందుకున్న క్రీడాకారులు

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

రేగొండ: ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రాజక్కపల్లి గ్రామ శివారులో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ట్రాక్టర్‌ను పట్టుకుని విచారించారు. ఇసుక తరలింపునకు ఎలాంటి అనుమతి పత్రాలు లేవని గుర్తించినట్లు తెలిపారు. ఈమేరకు టేకుమట్ల మండలానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ అకినపల్లి వినయ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గోదారంగనాథుల కల్యాణం

కాటారం: మండలంలోని బొప్పారం శ్రీ సీతారామ స్వామి ఆలయంలో సోమవారం శ్రీగోదారంగనాథుల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పురోహితులు వేదమంత్రోచ్ఛరణల మధ్య స్వామి కల్యాణం అత్యంత వైభవోపేతంగా చేపట్టారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాల అందజేశారు. మండలంలోని పలు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కల్యాణాన్ని వీక్షించారు.

మంగపేట: భోగి సందర్భంగా మండలంలోని రాజుపేట శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయం, బోరునర్సాపురంలోని శ్రీ సీతారామచంద్రస్వామి, కమలాపురం రామాలయంలో గోదా రంగనాథుల కల్యాణోత్సవాన్ని ఆయా ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఆలయ పూజారులు జీడికంటి మధుసూదనాచారి, నాభూషణశర్మ, వైభవోపేతంగా కల్యాణమహోత్సవం నిర్వహించారు.



స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

భూపాలపల్లి రూరల్: బహుమతులు అందిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి కోరిమిరాజు కుమార్



మొగుళ్లపల్లి: ముగ్గు వేస్తున్న బాలిక



మల్హర్: పాత రుద్రారంలో ఇంటి ఎదుట ముగ్గులు వేస్తున్న యువతి





మల్హర్: బహుమతి ఇస్తున్న నిర్వాహకులు



భూపాలపల్లి రూరల్: ముగ్గులు వేస్తున్న అక్కాచెల్లెళ్లు

వర్గీకరణ అమలుకు పోరాటం చేయాలి

ఎమ్మెస్పీ నాయకుడు ఇరుగు పైడి

మంగపేట: 30 సంవత్సరాల వర్గీకరణ పోరాటం చివరి సమయంలో అమలు కోసం మరో ఆత్మగౌరవ పోరాటం చేయాలని ఎమ్మెస్పీ జాతీయ నాయకుడు ఇరుగు పైడిమాదిగ అన్నారు. మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న తలపెట్టిన హలో మాదిగ చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా వెయ్యి గొంతులు లక్ష డప్పులు మాదిగల మహా సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సాంస్కృతిక చైతన్య రథయాత్ర సోమవారం రాత్రి మండల కేంద్రానికి చేరుకుంది. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు మాదిగల చైతన్య యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఇరుగు పైడి మాదిగ మాట్లాడుతూ.. 59 కులాలకు సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం ప్రతీ మాదిగ బిడ్డ ఇంటికో డప్పుతో కదలాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మెస్పీ కళా నాయకులు, రాష్ట్ర కోఆర్డినేటర్ బుచ్చన్న, జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యాంబాబు, నాయకులు రేలా కుమార్, ఇనుముల రమేశ్, పోలెపాక యాకయ్య, రాగుల శంకర్, మోతె రమేశ్, మదనపెల్లి నవీన్, ఎంపెల్లి శంకర్, సురేష్, ఈసంపెల్లి సురేందర్, శ్రీను పాల్గొన్నారు.



యాత్రలో పాల్గొన్న నాయకులు

బొగతకు సందర్శకులు

వాజేడు: మండల పరిధిలోని చీకుపల్లి సమీపంలో ఉన్న బొగత జలపాతానికి పర్యాటకులు తరలివచ్చారు. బొగత జలపాతం వద్ద సేద తీరారు. ఫొటోలు, సెల్ఫీలు దిగి అక్కడి నుంచి వెళ్లారు.



బొగత వద్ద పర్యాటకులు

వెలగని సెంట్రల్ లైట్లు

గోవిందరావుపేట: మండలంలోని పస్రలో సెంట్రల్ లైట్ సమస్యను వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా సభ్యుడు గొంది రాజేశ్ అన్నారు. మండల కేంద్రంలో సీపీఎం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజేశ్ మాట్లాడుతూ... కొన్ని రోజుల నుంచి పస్రలో ప్రధాన రహదారికి మధ్యలో ఉన్న సెంట్రల్ లైట్లు వెలగడంలేదన్నారు. దీంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వెంటనే గ్రామ పంచాయతీ అధికారులు, ఆర్అండ్‌బీ అధికారులు చొరవ తీసుకోని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి సోమ మల్లారెడ్డి, తీగల ఆగిరెడ్డి, చిట్టిబాబు, నాగరాజు, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాటారంలో భోగి మంటలు వేస్తున్న గ్రామస్తులు

వైభవంగా భోగి వేడుకలు

జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సంక్రాంతి పండుగలో భాగంగా సోమవారం భోగి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు ఇంటి ముందు రంగు రంగులతో ముగ్గులు వేసి గోబ్బెమలు పెట్టి నవధాన్యాలు పోసి సంతోషంగా గడిపారు. పలు చోట్లు భోగి మంటలు వేశారు. పలు సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. - సాక్షి నెట్‌వర్క్



టేకుమట్ల: ముగ్గు వేస్తున్న చిన్నారులు



భూపాలపల్లి రూరల్‌లో .. యువతి



మహదేవపూర్ మండల కేంద్రంలో భోగి మంటలు వేస్తున్న యువకులు



కాళేశ్వరంలో ముగ్గు వేసిన చిన్నారి

యువత క్రీడల్లో రాణించాలి



భూపాలపల్లి రూరల్: క్రీడాకారులతో ప్రజాప్రతినిధులు

- పీఏసీఎస్ చైర్మన్ సంపత్‌కుమార్

భూపాలపల్లి రూరల్: యువత క్రీడల్లో రాణించాలని జంగేడు పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్‌యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి మహేందర్ ఆధ్వర్యంలో సోమవారం కాసీంపల్లిలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమానికి మేకల సంపత్ హాజరై బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బండారి రవి, క్రీడాకారులు సామల హరీష్, పోలవేని అశోక్ యాదవ్, కోడూరు మహేందర్, మామిడి కుమార్, పానుగోటి రమేశ్, నలిగేటి సతీష్, జోరు క్రిష్ణ, మేకల అనిల్, చల్లూరి మహేష్, కెక్కర్ల రమేశ్, చల్ల అనిల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం: క్రీడలు మానసికోల్లాసానికి తోడ్పాడుతాయని మహదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కోట రాజబాపు అన్నారు. సోమవారం కాళేశ్వరంలో మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమతనాగరాజుల ఆధ్వర్యంలో దివంగత మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన వెంట నాయకులు ఆకుతోట సుధాకర్, కామిడి శ్రీనివాస రెడ్డి, అస్రర్, లేతకరి రాజబాపు, జానీ, మధుసూదన్, సత్యనారాయణ, పవన్‌శర్మ, సమ్మయ్య, దూది రాకేష్, నగేష్, ఇమ్రాన్, బన్నీ, శ్రీకాంత్, అంజి, పీఈటీ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని గోపాలపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామస్తుల ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం పాఠశాల ఆవరణంలో నిర్వహించిన క్రీడా పోటీలను కబడ్డీ జిల్లా అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎండి.రబ్బాని, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భద్రయ్య, సతీష్, కుమారస్వామి, ఐలయ్య, రాజు పవన్, పీఈటీలు శ్రీనివాస్‌రెడ్డి, భిక్షపతి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: క్రీడాకారులు క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు అన్నారు. భోగి, సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ క్రీడామైదానంలో బ్లూ వారియర్స్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ క్రీడలను లక్ష్మీనర్సింహారావు ప్రారంభించి మాట్లాడారు. దేశ భవిష్యత్ యువకుల చేతుల్లోనే ఉందన్నారు. అనంతరం ఎస్సై తాజొద్దీన్ మాట్లాడారు. డ్రగ్స్ మహామ్మారిని అరికట్టడంలో కళాశాల విద్యార్థులు ముందు ఉండాలని, ప్రజలను, యువకులను చైతన్యం చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణాశాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కాకులమారి ప్రదీప్ బాబు, నిర్వాహకులు తరుణ్, సాయి, క్రీడాకారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కాళేశ్వరం: వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న నాయకులు



చిట్యాలలో..

అవార్డు అందజేత

భూపాలపల్లి రూరల్: ఖమ్మం జిల్లా కేంద్రంలోని భక్త రామదాసు అడిటోరియంలో ఆదివారం స్వర మధురిమ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ఉత్సవాల్లో.. భూపాలపల్లికి పట్టణానికి చెందినదుప్పటి శోభన్ బాబు–హర్షిణిల కుమార్తె నవ్యశ్రీ పాల్గొని భరతనాట్యంలో ప్రతిభ చూపింది. దీంతో ఆమెకు నిర్వాహకులు జగత్ విఖ్యాత అవార్డు అందజేశారు. ఈ మేరకు పట్టణ వాసులు, కవులు, కళాకారులు నవ్యకు అభినందనలు తెలిపారు.



అవార్డు తీసుకుంటున్న నవ్యశ్రీ

గ్రామ కమిటీ ఎన్నిక

టేకుమట్ల: మండలంలోని కుందనపల్లిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పొన్నం చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా బోనాల సాగర్, గౌరవ అధ్యక్షుడిగా పేరాల రాజేశ్వర్‌రావు, ఉపాధ్యక్షులుగా మాస్కుల రాజయ్య, గుజ్జుల వెంకటేశ్, సహాయ కార్యదర్శిగా నడిగోటి రాజయ్య, కోశాధికారిగా అబ్బ కుమార్, ప్రచార కార్యదర్శిగా జూజిరి కుమారస్వామి, ముఖ్య సలహాదారులుగా పారనంది పైడి, దొమ్మటి ఓదెలు, జంగిలి లక్ష్మన్‌రావు, అంకూస్, నర్సయ్య, సమ్మయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పింగిళి వెంకటేశ్వర్‌రెడ్డి, మారం లింగారెడ్డి, బండెల నరేష్, గువ్వాడి లక్ష్మన్, మేకల రాజు, దేవేందర్, సలీం, బోనాల సతీష్, తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రం అందిస్తున్న రవిగౌడ్